మౌలిక వసతుల కల్పనకు కృషి

కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు



సీవరేజ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, అధికారులు

ఆల్విన్‌కాలనీ: కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రామ్‌నరేష్‌నగర్‌లో సీవరేజ్ లైన్ పనులను అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అన్ని కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న గాయత్రినగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు బుధవారం ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు కాలనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వేముల కృష్ణారావు, జనరల్ సెక్రటరీ వెంకట రమణాచారి, సభ్యులు జితేందర్, టీవీఎస్ రాజు, పుల్లివల్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సీఐని సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మోతీనగర్: కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ సామల వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఇటీవల డివిజన్ పరిధిలోని తులసినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన ఠాకూర్ అంకిత్‌సింగ్ మర్యాదపూర్వకంగా సీఐని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల ఆచూకీని పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో కిషన్ సింగ్, నాధూరామ్, చింటూ, శ్రీకాంత్, జహంగీర్, శివ పాల్గొన్నారు.

ఘన నివాళి

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ సభ్యుడు వై. కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ భవనంలో అసోసియేషన్ సభ్యుడు, లెక్కల మాస్టర్ వై. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోటేశ్వర రావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కంకర పరిచి.. నిర్మాణం మరిచి!

సీసీ రోడ్డు నిర్మిస్తున్నారన్న సంతోషంతో ఉన్న ఆ కాలనీ వాసులకు కష్టాలు మరిన్ని పెరిగాయి. కొన్ని సంవత్సరాలుగా రోడ్డు అధ్వానంగా ఉండటంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పనులు ప్రారంభించి మధ్యలోనే ఆగిపోవటంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల రోడ్లను తవ్వి ఇళ్ల ముందు అలాగే వదిలేశారు. మరికొన్ని చోట్ల రోడ్డు తవ్వి కంకర పరిచి నెలలు గడుస్తున్నా రోడ్డును పూర్తి చేయలేదు. రోడ్డు నిర్మాణం కోసం కాలనీ వాసులు ఎదురు చూస్తున్నారు.



ఎల్ఐజీ గృహాల వద్ద రోడ్డు నిర్మాణం కోసం పరిచిన కంకర

- సీసీ రోడ్డు కోసం ఎదురు చూపులు
- పనులు మధ్యలోనే ఆగడంతో కష్టాలు రెట్టింపు
- ఇంటి ముందు నుంచి వెళ్లడానికి కూడా వీలు లేని పరిస్థితి

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ భవనం వద్ద ఉన్న ఎల్ఐజీల్లో ఏప్రిల్ 24న రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారు 31 లక్షల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభమయ్యాయి. 25వ తేది ఉదయమే జేసీబీతో రోడ్డును తవ్వి కంకర పరిచారు. మరికొన్ని చోట్ల రోడ్డును తవ్వి అలాగే వదిలేశారు. ఇప్పటికి నెలపైన పూర్తి కావస్తున్నా రోడ్డు నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

కాలనీ వాసుల కష్టాలు

కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి పేరిట రోడ్డును తవ్విన అధికారులు మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో గుంతల రోడ్లతో చిన్నపాటి వర్షం వచ్చినా నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులను, అధికారులను కలిసి విన్నవించినా పట్టించుకోకపోవటంతో 'సాక్షి' దినపత్రికలో 'కాలనీ వాసుల కష్టాలు' అనే శీర్షికతో వారి గోడు వెళ్లబోసుకోవటాన్ని ప్రచురించింది. ఎట్టకేలకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగి పనులు ప్రారంభం కావటంతో కాలనీ వాసులు ఆనందపడ్డారు. కానీ ఆ మరుసటి రోజే పనులు ఆగిపోయి నెలలు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం ఎప్పుడు జరుగుతుందా? అని మళ్లీ ఎదురుచూస్తున్నారు. కంకర రోడ్లపై నడవలేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు తమ ఇళ్ల ముందుకు తీసుకువచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇళ్లముందే తవ్విన రోడ్ల కుప్పలు అలాగే ఉండటంతో చిన్నారులు బయటకు వెళ్లాలన్నా తల్లిదండ్రులు భయపడి ఇంట్లోనే ఉంచుకుంటున్నారు. కనీసం ఇంటి ముందు ఆడుకునేందుకు కూడా వీలులేని పరిస్థితి నెలకొందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం

అనివార్య కారణాల వల్ల రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేశాం. ప్రస్తుతం పనులు ప్రారంభించాలంటే వర్షం పడకుండా ఉండాలి. వర్షం పడటంతో రోడ్డు వేస్తే దెబ్బతింటుంది. అందువల్ల వేచి చూస్తున్నాం. త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపడతాం.

– రాధాకృష్ణ, ఏఈ, జీహెచ్ఎంసీ.



రోడ్డు నిర్మాణం కోసం ఇళ్లముందు తవ్వి వదిలేసిన వ్యర్థాలు

రోడ్డును తవ్వి వదిలేశారు



రోడ్డును తవ్వుతుండటంతో వెంటనే నిర్మాణం చేస్తారని, తన కాలనీలో రోడ్డు సమస్య తీరుతుందని సంబరపడ్డాం. కానీ మా ఇంటి ముందే తవ్విన రోడ్డు వ్యర్థాలను అలాగే వదిలేశారు. నెల తరబడి అలాగే ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. చిన్నారులను బయటకు పంపాలన్నా భయపడుతున్నాం. గడపదాటి బయటకు వేయలేని పరిస్థితి కాలనీలో నెలకొంది.

– మోహన్, స్థానికుడు

డ్రైనేజీల పూడికతీత చేపట్టాలి

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో డ్రైనేజీలల్లో పూడికతీత పనులు చేపట్టాలని బీజేపీ నాయకుడు తిరుపతి కోరారు. బుధవారం కూకట్‌పల్లిలోని వాటర్ వర్క్స్ జీఎం కార్యాలయంలో జీఎం ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో డ్రైనేజీల పూడికతీత పనులు కాక పొంగిపోర్లుతున్నాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ పూడికతీత వ్యర్థాలను తరలించకపోవడంతో వర్షం పడ్డప్పుడు తిరిగి డ్రైనేజీలకు మట్టి పోయి సమస్య మరింత జఠిలంగా మారుతుందన్నారు. భవానీనగర్, హరిజన బస్తీ, అంజయ్యనగర్ ప్రాంతాల్లో పాత డ్రైనేజీ వ్యవస్థ ఉందని, వాటి స్థానంలో జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.



వాటర్ వర్క్స్ జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న తిరుపతి



మాజీ కార్పొరేటర్ రంగారావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. – ఆల్విన్‌కాలనీ



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు బుధవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – కూకట్‌పల్లి

ముగిసిన ఆలయ బ్రహ్మోత్సవాలు

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలోని శ్రీహరి హర క్షేత్రంలో వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, పుష్ప యాగం, ధ్వజ అవరోహణ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి, ఈవో సతీష్, కమిటీ సభ్యులు మూర్తి, వెంకటేష్ యాదవ్, లక్ష్మీ నారాయణ, సంతోష్, జగదీష్, వీకే రావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లో శుక్రవారం నిర్వహిస్తున్న ఎల్లమ్మ పండుగకు రావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌కు బుధవారం ఆహ్వానం అందజేశారు. క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రాజ్, కృష్ణారెడ్డి, నాగేష్ పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంపు

'మనూ' అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొ. వనజ

రాయదుర్గం: మనూలో 2025–26 విద్యా సంవత్సరంలో మెరిట్ ఆధారంగా వివిధ కోర్సులలో అడ్మిషన్ల దరఖాస్తు గడువు తేదీని పొడిగించినట్లు 'మనూ' అడ్మిషన్ల ప్రొఫెసర్ ఎం వనజ బుధవారం తెలిపారు. జూన్ 19 వరకు గడువును పొడిగించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను దృష్టిలో పెట్టుకొని గడువు తేదీని పెంచినట్లు ఆమె వివరించారు. పీజీ డిప్లొమో ఇన్ టీచింగ్ ఇంగ్లిష్, నాలుగు పార్ట్ టైమ్ పోస్టుగాడ్యుయేట్ డిప్లొమో కోర్సులు, పది పార్ట్‌టైమ్ డిప్లొమో కోర్సు, ఏడు పార్ట్ టైమ్ సర్టిఫికెట్ కోర్సు, డిప్లొమో అండ్ బీఎస్సీ ఇన్ ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ ఇంటీరియర్ డిజైన్‌తో బాటు 24 వివిధ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో అడ్మిషన్లు పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను, ఇతర వివరాల కోసం 040–23006612 ఎక్స్‌టెన్షన్ 1801 లో సంప్రదించాలన్నారు.

కల్యాణం..కమనీయం



కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

- వైభవంగా శ్రీభూనీల సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు
- కల్యాణంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు
- పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

మోతీనగర్: కోరిన కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌లో కొనసాగుతున్న వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం ఉదయం సుప్రభాతసేవ, నిత్య ఆరాధనలు, యాగశాలలో ద్వారతోరణ, ధ్వజ కుంభ ఆరాధన, చక్రస్థాన అర్చన, పూర్ణాహుతి, నిత్యహోమం, బలిహరణం ఉదయం 11 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం, తీర్థ ప్రసాదం, సాయంత్రం 6 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం, లక్ష్మీ కుంకుమార్చన, ద్వార తోరణం, నిత్యహోమం, పూర్ణహుతి, సాయంత్రం 7 గంటలకు ఉత్సవ మూర్తులను కాలనీ వీధుల్లో ఊరేగింపు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కాయితి యాదవ్‌రెడ్డి, కలవాల ఏడుకొండలు, చరికి శ్రీనివాస్, బండారి ప్రసన్నాంజనేయులు, జిల్లా రవి, కె. మోహన్‌రావు, గాంధీ, విజయ్, టి. రామారావు, ప్రకాష్‌రావు, రామారావు, వాస్కోడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠ పూజలో ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు

లడ్డూ వేలం

స్వామివారి కల్యాణం, అన్నవితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 4 వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం స్వామివారి లడ్డూ వేలం నిర్వహించారు. తలాటం రామారావు దంపతులు రూ.1.1 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో పిల్లి తిరుపతి, సిరికి శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

మూసాపేట: మూసాపేట జనతానగర్‌లోని ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, పగడాల బాబురావు పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తుకారాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చందానగర్: హఫీజ్‌పేట్, మాదాపూర్ డివిజన్ల పరిధిలో గురువారం రూ.1.60 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. మాతృశ్రీనగర్‌లో రూ.40 లక్షలు, హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో జనప్రియనగర్ ఫేజ్–2లో రూ.85 లక్షలు, రామకృష్ణనగర్, ప్రజయ్‌సిటీ కాలనీలలో రూ.35 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజలను ఏనాడూ ఇబ్బంది పెట్టలేదు

- రాక్షసుల్లా పీడించే కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: బీఆర్ఎస్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ బోరబండ డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్దార్ కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని తీరు ఉందని విమర్శించారు. కట్టుకున్న చిన్న ఇల్లును కూడా కూల్చేసి నానా రకాలుగా వేధించడం వల్ల తట్టుకోలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. రాక్షసుల్లా పీడించే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజు త్వరలో ఉందన్నారు. దయచేసి ఎవరూ కూడా ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, ధైర్యంగా ఉండాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, సత్యం, ఐలయ్య, వీరారెడ్డి, అబ్దుల్ రహీమ్, నూర్, అమీద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి బడిబాట



బాలానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

బాలానగర్: బడిబాటను శుక్రవారం నుంచి నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. గడిచిన సంవత్సరాల్లో బడిబాట నిర్వహించక ముందు బడిలో విద్యార్థుల చేరిక తక్కువగా ఉండేది. బడిబాట ముగిసేనాటి విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగటం జరిగింది.

బడిబాట ప్రధాన అంశాలు

- బడిబాటలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మొదలైన వారిని కలిసి అన్ని ప్రాంతాల్లో జయ శంకర్ బడిబాట అవగాహన ర్యాలీ నిర్వహించాలి.
- బడీడు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించడం, పాఠశాలకు వెళ్లే పిల్లల జాబితాను తయారు చేసి గ్రామ విద్య రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకోవటం.

కార్యక్రమం ద్వారా గతంలో పెరిగిన అడ్మిషన్లు

- అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేటా తల్లిదండ్రులను ప్రోత్సహించడం. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తే ప్రభుత్వం అందించే ప్రయోజనాలు వివరించడం, పాఠశాలల్లో సౌకర్యాలపై బ్రోచర్లు, కరపత్రాలు పంచడం ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం.
- పాఠశాలకు విద్యార్థి, తల్లిదండ్రులతో వచ్చినపుడు వారికి ఒక మొక్కను అందజేయాలి. పాఠశాలల్లో చేరని, పాఠశాల వయస్సు దాటిని పిల్లలను గుర్తించి 12వ తేదీ నాటికి వారిని పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేయాలి.
- 13న విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, ఔత్సాహికులను ఆహ్వానించి సామూహిక అక్షర అభ్యాసాన్ని నిర్వహించాలి.
- ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు అందజేస్తారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని బడిలోనే భవిష్యత్ ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలి.

గెజిట్ మంజూరు కోసం వినతి

కూకట్‌పల్లి: రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరు కాపులకు పేరుకు చివర పటేల్ గెజిట్ కోసం మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వంలో బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వాసాల బాలరాజు, పగడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అదనపు శ్లాబ్ కోసం ఎంపీకి వినతి



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు శ్లాబ్ నిర్మాణానికి కృషి చేయాలని బుధవారం ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కళాశాల నూతన భవన నిర్మాణ స్థితి, కళాశాలలో విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతాన్ని వివరించారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదుల నిర్మాణం, నూతన భవనంపై అదనపు శ్లాబ్ అవసరాన్ని ఎంపీకి వివరించారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలో సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్‌ను ఆయన కార్యాలయంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మాధవరం శ్రీనివాస్‌రావు, మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, రవీందర గౌడ్, కృష్ణారావు, వెంకట్రావు, రమేష్, అరిగె శ్రీనివాస్, చేరుకుల రాజు, కృష్ణవేణి, విద్యాకల్పన, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



బండి రమేష్, వెంకటేశ్వర్‌రావుని సన్మానిస్తున్న ఆలయ కమిటీ